కథానిక

# సుకుమారుడి పెంపకం

"శ్రీ రాగి"

సాయంకాలం. సూర్యుడు అస్తమించటానికి ఇంకా ఎంతో వ్యవధిలేదు. సునీతుడప్పుడే తన పొలంపని ముగించుకొని పచ్చిగడ్డి మేస్తున్న ఎద్దులనుచేర్చి బండి కట్టుకొని ఎద్దులను మెల్లగా అదిలించుకొంటూ ఇంటిత్రోవ పట్టాడు. అతని శరీరం కండలుతేరి బలిష్ఠంగా కనపడుతున్నది. ఆ వయస్సు యువకులలో ఉండవలసిన ఉత్సాహము సునీతునిలో రెండింతలుగావున్నట్లు అతని ముఖం చూచినవారికి తేలికగా గ్రాహ్యమవుతుంది.

సునీతుడు యేమాత్రం సోమరి కాడు. అతను తన అయిదెకరాల మాగాణీలో స్వంత సేద్యం చేసుకొని సమృద్ధిగా పంటలు పండించుకోగల్గుతున్నాడు. తనకు కావలసిన కూరగాయలు తన ఇంటి ఆవరణలోనే పండించుకొంటున్నాడు. అతనికి ఒక గేదె వున్నది. అతని కుటుంబానికి-కుటుంబమంటే ఎవరున్నారు గనుక? భార్యసుగుణ ఒక్కతేగా-ఆ పాడి సమృద్ధిగా సరిపోతుంది.

సునీతుని దుస్తులను చూసిన ఎవరైనా అతను నిరాడంబరుడని ఒప్పుకోక తప్పదు. ధోవతి, చొక్కా, పైన ఉత్తరీయం.

సునీతుని భార్య సుగుణ సార్థక నామధేయురాలు. ఆమె భర్త ఆదర్శభావాలకు అనుగుణంగా నడచుకొంటూ వుంటుంది. యే విషయంలోనూ భర్త కెదురాడి ఎరుగదు. ఆ పల్లెటూరిలో ఆ భార్యాభర్త లిద్దరూ నిరాడంబరంగా తమ జీవితం గడుపుతున్నారు.

సుగుణ చాలా పొదుపుగా సంసారం నిర్వహిస్తున్నది. వస్త్ర వ్యామోహంగాని, విలాస వస్తువులమీద మోజుగాని, ఆమె కింతవరకు కల్గలేదు.

సునీతుడు తన రెండెద్దులబండిని తోలుకుంటూ ఇంటికివచ్చి చేరేడు. సుగుణ గృహంముందర పశువుల పాకలో గేదెదూడల తలనిమురుతూ గేదె కుడితి త్రాగుతుంటే చూస్తూవున్నది. భర్త రాక గమనించిన సుగుణభర్తను కళ్ళతోనే ఆహ్వానిస్తూ చిరునవ్వు నవ్వింది.

సునీతుడు తను పొలంలోపడ్డ శ్రమను భార్య చిరునవ్వుతో మరచిపోయి, ఆనందంతో తన్మయుడైనాడు.

"ఇవాళ కొంచెం తొందరగానే ఇల్లు చేరుకొన్నారే" అంటూ సుగుణ భర్తను పలకరించింది.

బండినుంచి ఎద్దులను విప్పి పాకలో కట్టివేస్తున్న సునీతుడు భార్యతో "ఆఁ ఇవ్వాళ పొలంలో పెద్దపనిలేదు" అని ప్రత్యుత్తరమిచ్చాడు.

సునీతుడు ముఖమూ, కాళ్ళూ కడుక్కొని భార్య సిద్ధంగా ఉంచిన వేడినీటితో స్నానం కానిచ్చి, సుగుణ కొసరికొసరి భోజన పదార్థాలు వడ్డిస్తుంటే, ప్రీతిగా భోజనం ముగించుకొని తన గదిలో పడకమంచంమీద మేను వాల్చాడు.

తన భోజనముగూడా ముగించుకొని వంటిల్లు సర్దుకొని పడకగది చేరుకొన్నది సుగుణ.

"నీలో ఎన్నడూలేని సౌందర్యం తొణికిసలాడుతున్నది." అని చిరునవ్వు నవ్వుతూ అన్నాడు సునీతుడు భార్యనుచూచి.

"అలాగా? అయితే కారణమేమిటో చెప్పుకోండి" అంది సుగుణ సిగ్గుతో.

"ఏమో నాకేం తెలుస్తుంది. కనపడుతున్న విషయం మాత్రం చెప్పాను."

"ఈ మాత్రం కనుక్కోలేరా?" పరిహాసించింది సుగుణ...సిగ్గుతోనే.

"ఓహో!" సంతోషాన్ని వెలిబుచ్చాడు సునీతుడు. "నీ చిరకాలవాంఛితం నెరవేరబోతున్నదన్నమాట" అన్నాడు సునీతుడు మందహాసంతో.

"అవును" మీకేం అసూయగా వుందా?"

"అసూయగా వుండదూ మరి? నీవు నామీద చూపించే ప్రేమాదరణలలో భాగస్వామి ఉద్భవించబోతున్నాడంటే అసూయగాదా మరి?"

"ఇంకా భూమిమీదన్నా పడని ఆ ప్రాణి మీద నిష్కారణంగా ఆరోపణలెందుకు చేస్తారు?"

"నిష్కారణం గాదు సకారణమే. తినబోతూ రుచి అడగటం దేనికి? అబ్బాయిగారు పుట్టడం మీ ప్రవర్తనలో మార్పు రావటం. నే చూడక పోతానా?" సవాలుచేస్తూ అన్నాడు సునీతుడు.

"బాగానేవుంది వరస" అంటూ సుగుణ భర్త ఒడిలో వాలింది.

సునీతుడికి తగినట్లుగా సుగుణ నడుచుకొంటున్నది సంసార నిర్వహణలో. ఆమె నల్ల పూసలవండ నల్లగా నిగనిగా మెరుస్తూ, ఆమె మెడ నలంకరించుతూంటుంది.

సునీతు నింట్లో ప్రతి వస్తువుగూడా. ఆ దంపతుల నిరాడంబరత్వాన్ని ఋజువుచేస్తుంది. అవసర సమయాలలో దంపతు లిద్దరుగూడా పొరుగు వారికి సహాయం చెయ్యటానికి వెనుదీయరు.

ఓ శుభముహూర్తాన సుగుణకు పుత్రుడు కల్గాడు. సుగుణ తన ముద్దుకొడుక్కి సుకుమార్ అని నామకరణం చేసింది.

సుకుమార్ క్రమంగా పెరుగుతున్నాడు. అతని వయస్సుతోపాటు, అతనిపట్ల సుగుణ ప్రేమకూడా దినదినాభివృద్ధి అవుతున్నది.

"ఏమండీ, అబ్బాయికి నూలు చొక్కాలు మోటుగా ఉన్నయ్యండీ!" ఒకరోజున అంది సుగుణ భర్తతో.

"అవును అనుకో. అప్పటికీ మనంవడికే నూలంతటి సన్ననూలే అబ్బాయి చొక్కాలకు వాడుతున్నాంగా?" అన్నాడు సుకుమార్.

"మనం పెద్దవాళ్ళం మోసినట్లు, చంటి వెధవ అంత మొద్దుగుడ్డలను మోయటం కష్టంగాదుటండీ" అనునయంగా అంది సుగుణ.

"అయితే నీ ఉద్దేశమేదో చెప్పరాదూ?"

"మనకిన్నాళ్ళకుగదా ఒక్క నలుసుపుట్టింది. వాడికి జరిపించకపోతే ఇంకెవరికి జరిపిస్తాం?"

"అయితే పట్టణంలోకెళ్ళి మంచిమంచి నూలు గుడ్డలూ సిల్కుగుడ్డలూ పట్టుకురమ్మంటావా?"

"తెమ్మంటే మీరు తీసుకురారని కాదుగాని అది మీ పద్ధతికి విరుద్ధంగా?"

"ఆసంగతి నీకు తెలుసుగా? అయితే రెండు మాటలూ నువ్వే అంటే ఎట్లా? కర్రవిరుగకుండా పాముకు చంపాలంటావు?"

"తల్లిమనసుగనుక, అబ్బాయి కష్టపడిపోతున్నాడే అని ఉండబట్టలేక అన్నాను. అంతేగాని మీ పద్ధతులకెదురీత ఈదమనలేదు." అంది సుగు తన మనస్సులోని కోరికను, గుప్తంగా దాచి పెట్టుతూ.

అప్పటికీ విషయంలో సునీతుడు ఎటు తేల్చుకో లేకపోయినాడు. కాని తర్వాత రెండ సందర్భాలలో సుకుమారుకి నూలుగుడ్డల మోటుగా ఉంటయి అని భర్తకు తిరిగి అన్యా శంగా సూచించింది.

సునీతుడుకి భార్యమనస్సు కష్టపడుతుంటే చూడలేదు. వెంటనే దగ్గరున్న బస్తీకెళ్ళి కావ సినన్ని సిల్కుగుడ్డలు, మిల్లుగుడ్డలు, తీసుకొచ్చి సుకుమారుకు కట్టించాడు.

"ఈ ఎర్ర సిల్కుచొక్కా చూడండి. అబ్బా యికి ఎంత అందం ఇచ్చిందో?" అన్నది సుగు ఎర్ర సిల్కుచొక్కాతొడుక్కున్న మూడునెల సుకుమారును చూపిస్తూ.

"బాగానేవుంది" అన్నాడు సునీతుడు.

"ఇప్పుడు మనబ్బాయి రాజాబిడ్డలాగున్నాడ గదూ?" అంది సంతోషంతో సుగుణ సుకుమ రుని గులాబీమొగ్గలలా ఎర్రగా నునుపుగావున బుగ్గలను చుంబిస్తూ.

సుకుమారు పెద్దవాడవుతున్నకొద్దీ సుగు మనసులో మార్పురాసాగింది. ఆమె మనస్సు పూర్తిగా సుకుమారు ఆక్రమించాడు. సుకుమా సౌఖ్యం కోసమే ఆమె సదా ఆలోచిస్తు ఉంటుంది.

ఆ పల్లెటూరిలో తనకొడుకు తిరగటం, ఆ కోటం, చదువుకోటం మోటుగా భావించిం పట్టణవాసంలో తన కొడుకును పెంచా ఆమెకు అభిలాషపోయింది.

"ఏదుండీ యీ పల్లెటూరులో ఎన్నాళ్ ఉంటాం? విసుగుపుట్టడంలేదూ?" అంది ఒకనా సుగుణ భర్తతో.

"ఏం? కొడుకుపుట్టగానే పల్లెటూరు ప రాకపోయిందా?" అన్నాడు సునీతుడు.

"ఆఁ ఏముందండీ ఇక్కడ? మీరు పొ పోయి సాయంకాలంగాని రారు. ఈలోపల నే విసిగిపోతున్నాను. రాట్నం వడికినా ఎంతసే వడుకుతాను? ఎంతకీ ప్రొద్దుపోకుండా వుం అబ్బాయికీ అయిదేళ్ళు పూర్తి కావస్తున్నం వాణ్ణిని బడిలో వేయొద్దూ?"

"ఏం ఈవూళ్లో చాలామంది పంతుళ్ళున్నారుగా?"

"బాబోయ్! ఆ మోటుపంతుళ్ల దగ్గరికి మన అబ్బాయిని పంపించటమే! వాళ్ళసలు పిల్లలని కొట్టడమే కాని ఏం చదువుచెప్తారు? అసలీ పల్లెటూరిపిల్లలతో మన అబ్బాయి తిరుగుతే చెడిపోడూ?"

"అయితే ఏమంటావు?"

"పట్టణం పోదామండీ! అక్కడో పెద్ద యిల్లుతీసుకుని హాయిగా ఉండొచ్చు. మనబ్బాయికి ఇంటిదగ్గర ప్రైవేటు మాస్టరును కుదర్చవచ్చు. ఈ పల్లెటూరు వదిలిపెడితే మనకూ కాస్త తోస్తుంది. ఏమంటారు?"

"ఈ పొలం పుట్రా, గొడ్డూ, గోదా యేం చెయ్యమంటావు?"

"పొలం కౌలుకిచ్చేద్దాం. గేదెను తోలుకుని పోవచ్చు. కాని పట్టణంలో ఉన్నత కుటుంబీకులెవరూ ఈ బాదరబందీ పెట్టుకోరు. అన్నీ డబ్బు పెట్టి కొనుక్కోవచ్చు."

"కౌలుకిస్తే వాళ్ళు సరిగా డబ్బిస్తారా?"

"ఎంతమంది పట్టణంలో వుండి భూములు కౌలుకిచ్చుకోటం లేదండీ? మనమొక్కళ్ళమేనా?"

"అయితే మరం పట్టణానికి మారుద్దామంటావు?"

"మీ యిష్టం. నేనేం మిమల్ని బలవంతం చెయ్యబోటంలేదు. ఇదంతా అబ్బాయి చదువుకోసం, బాగుకోసం. ఆలోచించి చెప్పాను. తర్వాత మీ యిష్టం. అందరి పల్లెటూరి పిల్లలలాగే మన అబ్బాయి పెరుగుతాడు. పెద్దవాడై మీ పొలం సేద్యంచేస్తాడు. ఇంత తింటాడు. తిరుగుతాడు. ఎప్పుడో ఒకప్పుడు అందరిలాగే రాలిపోతాడు. ఇంతేగదూ జీవితం"అంది సుగుణ దగ్గకంఠంతో.

ఆమె మనస్సులో విచారం ఆమెముఖంలో స్పష్టంగా ప్రతిబింబిస్తున్నది.

* * *

పట్టణంలో ఒక పెద్దడాబా అద్దెకు తీసుకొన్నాడు సునీతుడు. తనపొలం కౌలుకిచ్చి గేదెను అమ్మేశాడు. ఇంట్లో యెలక్ట్రిక్కులైట్లు ఫానులు అమర్చబడ్డయి. కావలసినంత ఫర్నిచరు కొని ఆ డాబా ఇంటిలో పొందికగా అమర్చింది సుగుణ.

సుకుమారుని చూసినవాళ్లు అతను జమీందారు బిడ్డడా అని అనుకోకపోరు. సన్నటి, అందమైన సిల్కుదుస్తులనే సుకుమారుకు తొడుగుతుంది సుగుణ. అతని మెడలో చిన్న బంగారపు నెక్లీసు ఎప్పుడూవుండి, అతని అందాన్ని ద్విగుణీకృతం చేస్తుంటుంది.

సుకుమార్ కాళ్ళకి ఖరీదైన స్లిప్పర్లు ఎప్పుడూ వుంటయి.

ఈ ఏర్పాట్లన్నీ సునీతుడామోదించీ, ఆమోదించనట్లుంటాడు. దీర్ఘంగా పరిశీలించినవారికి అతని ముఖంలో యేదో విచారం పొడగట్టక మానదు.

ప్రాథమికవిద్య నేర్పటానికి సుకుమారుకు ప్రైవేటుమాస్టారును కుదిర్చారు.

సుకుమారుకి ప్రొద్దుపోవటంకోసం అనేకమైన ఆటవస్తువులను తెప్పించింది సుగుణ. సుకుమారుకి బయటికివెళ్ళి తోటిబాలురతో ఆడుకునే అవుసరం లేకపోయింది. అతనికి తనయింటి ఆవరణదాటి బయటికివెళ్ళే అగత్యంలేదు.

ఇలా రెండుమూడేళ్లు గడిచినయి. సుకుమారుని ఉన్నతపాఠశాలలో వేయాల్సివచ్చింది.

పాఠశాలకు వెళ్ళటంకోసం ప్రత్యేకంగా ఒక సైకిలురిక్షాను కొనిపించింది సుగుణ. కాలు క్రిందపెట్టకుండా రోజూ స్కూలుకు వెళ్ళివస్తుండేవాడు.

రానురాను సుకుమారులో తను ఇతర పిల్లలకన్న ఎక్కువ హోదాలోని వాడననే భావం నాటుకొని పోయింది. తోటిపిల్లలతో అతను మాట్లాడక ముభావంగా ఉండేవాడు.

స్కూలు ముగియగానే నేరుగా ఇంటికివచ్చి, మిగతా కాలం ఇంటిదగ్గరే గడిపేవాడు.

సుకుమారుని పద్ధతులు సునీతుడికి నచ్చక పోయినా, సుగుణనుచూసివారించలేకపోయేవాడు.

రాజు సుకుమారు క్లాసుమేటు. రాజుకి సుకుమారునితో స్నేహం చేసుకోవాలని అభిలాష. కాని సుకుమారు ఎవరితోనూ చనువుగా మాట్లాడడాయె ఖర్మం. రాజు క్లాసుచదువులో చాలామందికన్న ఉత్తముడుగా పరిగణించ బడుతున్నాడు.

రెండుమూడుసార్లు రాజూ, సుకుమారుని యేదోవంక పెట్టి పలుకరించబోయేవాడు. కాని సుకుమారు చనువిచ్చేవాడు కాదు.

ఇప్పుడు సుకుమారు ఘర్షఘోరం చదువుతున్నాడు.

ఒకసారి రాజూ పెద్దజబ్బు పడ్డాడు. యాన్యువలు పరీక్షలకని యెక్కువగా చదవటంలో అతని బుర్ర చెడింది. ఒక నెలరోజులు బాగా మంచంలో వున్నాడు. సుకుమారుని క్లాసు మాస్టారు, తోటి పిల్లలు అంతా వెళ్ళి రాజును చూసొచ్చారు.

సుకుమారునికూడా రమ్మన్నారు వాళ్లు. కాని సుకుమారుకి ఒక బీదకుర్రవాడి ఇంటికి వెళ్ళటానికి మనసొప్పలేదు. ఆరోజు సాయంకాలం ఇంటికి త్వరగా తిరిగి వచ్చాడు.

"యేంరాబాబు నాలుగింటికే తిరిగివచ్చావేం? బడితొందరగా విడిచి పెట్టారా" సుగుణ అడిగింది.

"కాదమ్మా" అన్నాడు సుకుమార్.

"మరేమిటిరా?"

"మా క్లాసులో రాజు అనే కుర్రాడికి బాగా జబ్బుచేసింది. మా క్లాసు టీచరు, క్లాసుపిల్లలూ అంతా ఈ సాయంకాలం చూడటానికి వెళ్ళారు"

"మరి నువ్వుకూడా వెళ్ళి చూసిరాకపోయినావా?"

సుకుమారు కొద్దిసేపు మాట్లాడలేదు.

"ఆ కుర్రాడు చాలా బీదవాళ్ళ పిల్లాడమ్మా"

"అయితే నీకేంరా?"

"వాళ్ళు ఎక్కడో పూరిగుడిసెలో ఉంటారుట. అక్కడికెళ్ళాలంటే చాలా సందుగొందులు తిరిగాలి. రోడ్లన్నీ నానాఅసహ్యంగాఉంటయి." అన్నాడు సుకుమార్.

"అక్కడికి వెళ్ళటం అవస్థ, బీదవాళ్ళింటికెళ్ళట మెందుకనీ ఊరుకున్నావన్నమాట?" అంది సుగుణ.

సుకుమారు మౌనంగా ఊరుకొన్నాడు.

సునీతుడు తల్లీ కొడుకులకు జరిగిన సంభాషణ వింటూనే ఉన్నాడు.

సుకుమార్ ప్రవర్తన భార్యాభర్తలిద్దరి మనస్సులలో ఆలోచనలను రేపింది.

ఇంకా కొన్నాళ్ళు గడిచినయి.

ఒకరోజున క్లాసులో టీచరు మధుఅనే
కుర్రవాడి కోసం చందాలు పిల్లల దగ్గరను
వసూలుచేస్తున్నాడు. మధుచాలా బీదపిల్లవా
నెలజీతం కట్టడానికి డబ్బులేకపోతే అతనిపే
స్కూలురిజిష్టరులోనుంచి కొట్టివేసేరు.

నెలరోజులనుంచి మధు స్కూలుకు రావ
లేదు. మధు క్లాసులో అందరికన్నా తెలివి
కుర్రవాడు. బాగా చదువుతాడు. నెలరోజ
నుంచి స్కూలుకు రాకపోయినా స్కూలు పాఠా
మిగతా పిల్లలకన్నా అతనికే బాగా వస్తు
కారణం మధు ఏరోజు నోట్సు ఆరోజు తో
సహాధ్యాయుల దగ్గర వ్రాసుకొని ఇంటిద
పాఠాలు చదువుగుంటాడు.

తెలివైన బుర్ర కావటంవల్ల టీచరు చె
కుండానే, పాఠాలు, లెక్కలు చక్క
గ్రహించగల్గేవాడు.

చందాలకోసం టీచరు ఎవర్నీ బలవంత
టము లేదు. ఎవరికి తోచింది వారు చందా
న్నారు. ఆశ్చర్యమేమిటంటే సుకుమారు చం
అందరితోపాటు వెయ్యలేదు. అందరితోపా
తనుకూడాచందాఇయ్యాలని సుమారుకితోచే

మరునాడు సునీతుడు బజారున వెళుతు
క్లాసు టీచరు కనుపించాడు.

టీచరుకు నమస్కారం చేసిన తర్వాత సు
డన్నాడు, "మా అబ్బాయి సుకుమారు బ
చదువుతున్నాడు గదా?" అని.

"చదువులో యేం లెండి మీ అబ్బాం
మీకు కోపం వస్తుందేమో మీఅబ్బాయిని గు
ఒకముక్క చెప్తే?"

ప్రశ్నార్థకంగా చూశాడు మాస్టరు
సునీతుడంత కోపమొచ్చే విషయమేమిటన్న

"ఆఁ ఏం లేదండీ. మీ అబ్బాయి అంద
కలిసిమెలిసి తిరిగేరకం కాదండి. అందరూ ప
త్రోవను పోడుకదా?"

"అసలు సంగతేమిటండీ మాస్టరుగారు

"నిన్న క్లాసులో మధు అనే బీదపిల్ల
కోసం చందా వసూలు చేసేను. అతను
కట్టకపోవటంవల్ల నెలరోజులనుంచి స్కూ
రావటంలేదు లెండి. అందరూ పిల్లలూ
తమ తాహతుకు తగినట్లు చందాఇచ్చారు.
మంది వాగ్దానం చేసేరు."

"సుకుమారు చందా ఏమి ఇస్తానన లేదా?"

"ఆదేకదండీ చెప్పటం? అసలు మీకీ సంగతంతా చెప్పటం చందాకోసం కాదుసుమండీ. మీ అబ్బాయి ప్రవర్తన మీకు తెలియటంకోసం చెపుతున్నాను. చూడగా మీ సుగుణాలు, మీ పరోపకారబుద్ధి, నిరాడంబరత్వం అతనికేం అంటినట్టు లేదు" అన్నాడి క్లాసు టీచరు.

"ఈ డబ్బు తీసుకొని ఆ బీద పిల్లవాడికోసం ఖర్చుపెట్టండి" అంటూ సునీతుడు మాస్టరు చేతిలో కొంత డబ్బుంచాడు.

"మీ కుర్రాడందరితోనూ కలవడని చెప్పాను చూసారూ? మీవాడిని చూస్తే తనే అందరికన్న భాగ్యవంతుడనీ, ఎక్కువ హోదాలోని వాడినని అతను అనుకుంటున్నట్లుగా నాకు తోస్తుంది ఇలా అంటున్నానని మీరేం అనుకోరు గదా?"

"అబ్బే మా కుర్రాడి బాగుకోసమే గదా మీరింత చెప్పటం?"

టీచరు దగ్గర శలవు తీసుకొని ఇంటికివచ్చాడు సునీతుడు.

అతిగారాబంవల్ల, అతిజాగ్రత్తవల్ల సుకుమార్ చెడిపోయాడు. అతను త్తసోమరిగాతయారయాడు. ఒక చిన్నపని గూడా స్వయంగా చేసుకోలేడు. మొహం కడుక్కోను నీళ్ళదగ్గరనుంచీ, సుగుణ అందియ్యాల్సిందే. అతను తన పనులన్నిటినీ తల్లి మీద పురమాయించి ఊరుకునేవాడు. చివరకు ఒక పుస్తకానికి అట్ట వేయాలన్నా అతనికి చేతకాదు. కాసుకు మాత్రం వెళ్లి వస్తూంటాడు. బాహ్య ప్రపంచంలోని కష్టసుఖాలు అతనికి అతీతం.

ఆతని మెదడుకు పనిలేదు. కావలసినవన్నీ తల్లి ఎప్పటికప్పుడు సమకూరుస్తుంటే, సుకుమారుకు తను దేనికోసం కష్టపడాలో అర్థం కాలేదు.

తనతోటి బాలురకన్న అతీతుడని అనేభావం అతనిలో పాతుకుపోయింది.

సునీతుడు ఇంటికి తిరిగివచ్చిన తర్వాత సుగుణతో సుకుమారుని విషయం ప్రస్తావించాడు.

సుగుణకు తన గారాబంవల్ల, అతిజాగ్రత్తవల్లా సుకుమారెల్లా చెడిపోయాలో అర్థమైంది. ఆమె మూలోద్దేశ్యమే భంగమైంది. ఇంక సుకుమారుని సరియైన త్రోవలోకి తీసుకరావటానికి ప్రయత్నించ సాగింది.

స్కూలుకు వెళ్ళడానికి సైకిలురిక్షా మానిపించింది. మొదటి రెండురోజులు సుకుమారు స్కూలుకు నడిచి వెళ్ళాడుగాని ఆతర్వాత నడిచిపోవటానికి నిరాకరించాడు. తను బడికి నడిచిపోలేనని, రిక్షా కావాలని పట్టుబట్టాడు. విధిలేక సుగుణ తీరిగి రిక్షా ఏర్పాటు చేసింది.

సిల్కు దుస్తులు కుట్టించటం మానేసింది. గాని సుకుమారు ససేమిరా ఆ దుస్తులే కావాలన్నాడు.

సుకుమారుని హృదయంలో ఆతను యితరులకన్నా గొప్పవాడిని అనే భావనలో ఏమార్పూ తీసుకురాలేకపోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే సుకుమారునిలో మార్పు తీసుకురావాలి అనే ప్రయత్నంలో సుగుణ కృతార్థురాలు కాలేకపోయింది.

తనచేతులారా సుకుమారుని పెడదారిని పట్టించింది. ఆ దారినుంచి తప్పిద్దామంటే సుగుణ చేతకావటంలేదు.

సుకుమారు పెద్దవాడవుతున్నకొద్దీ అతనిభోగలాలసత్వానికి సునీతునిఆస్తి కర్పూరంలా హారించిపోతున్నది. అతను తల్లిదండ్రుల కష్టసుఖాలు గూడా పట్టించుకోటంలేదు. ఆవున్న ఆస్తికాస్త అయిపోయిన తర్వాత సుకుమారుని జీవితంఏమవుతుందో, సుగుణ ఊహించలేకపోయింది.

సుకుమారు స్కూలుఫైనలు పరీక్ష ముమ్మాటు పల్టీకొట్టాడు. అంతటితో అతను చదువుకుస్వస్తి చెప్పాడు. సుకుమారు చుట్టూ, బెల్లం చుట్టూ ఈగల్లాగా అనేకమంది మిత్రులు చేరారు.

సునీతుడు తన కుమారుడి పతనం తన కళ్ళ చూడలేక కాబోలు పరలోకాంతరగతుడైనాడు. సునీతుడికిప్పుడు నిండు స్వేచ్ఛ లభించింది. అతనికి పట్టపగ్గాలు లేకుండా పోయినయి.

సుగుణ ఎంతో బోధించింది కొడుక్కి. బ్రతిమాలింది. నే చెప్పేది నీ బాగుకోసమే అంది. తల్లిమాటలు ఎలా వింటాడు సుకుమార్? తల్లిని తిట్టడం కూడా సాగించాడు. సుగుణకు జీవితం ఒక మహానరకంలా కనుపించింది.

ఒక్కొక్క ఎకరమే సునీకుమారు విక్రయించ సాగాడు. తనూ, తనమిత్రులూ, వేశ్యలూ— జల్సా! ఎప్పుడూ రెండుచేతుల్లో రెండు మద్యపు సీసాలు. ఎప్పుడూ త్రాగుడుమైకంలో వుంటాడు సుకుమార్. బండబూతులు తిడుతుంటాడు చుట్టూవున్నవాళ్ళని. ఆ తిట్లను అతనిప్రక్కన చేరిన జల్సారాయిళ్లు ఆనందిస్తుంటారు.

ఇలా డబ్బు నీళ్ళలాగా ఖర్చుపెట్టుతుంటే మేరుపర్వతంగూడా తరక్కుమానదు. అటువంటిది సుకుమారుని ఆస్తి ఒకలెక్కా? ఆఖరి ఎకరం పొలంగూడా అమ్మి తెగత్రాగాడు సునీతుడు. ఆ డబ్బుగూడా అయిపోయింది.

ఆ రాత్రి ఒంటిగంటకు తూలుతూ, తూలుతూ సుకుమారు ఇంటికిచేరాడు. సుగుణ నిద్రపోకుండా ఎదురు చూస్తున్నది.

సుకుమారుడు ఇంట్లోకి రాగానే ఆ మైకం తట్టుకోలేక ద్వారందగ్గర కుప్పకూలిపోయాడు.

సుకుమారు పరిస్థితి చూసి సుగుణచాలా దుఃఖించింది. సుకుమారుని జాగ్రత్తగా ఎత్తి మంచం మీద పడుకోబెట్టి ఉపచారాలు చేసింది. ఆ రాత్రంతా సుకుమారు పిచ్చిప్రేలాపన చేస్తున్నాడు.

తెల్లవారినతర్వాత సుకుమారుకి కొద్దిగా తెలివొచ్చింది. మళ్ళీ బాహ్యప్రపంచంలో పడ్డాడు.

పదిగంటలకు మామూలుగా లేచి బయటికి వెళ్ళటానికి సిద్ధపడ్డాడు. జేబులుతడుముకొన్నాడు. చిల్లికానీకూడా కనుపించలేదు. చేతిలో డబ్బులేందే బయటికివెళ్ళి తనుచేసే దేమిటి? సుకుమారుకి తనమిత్రులు జ్ఞప్తికి వచ్చారు. శేఖరం ఇంటికి వెళ్ళి సుకుమారు శేఖరాన్ని పిలచాడు. శేఖరానికి తెలుసు సుకుమారుని ధనమంతా అయిపోయిందని. మరి ఇంకా సుకుమారునితో తనకు పనేమిటి? ఇంట్లోనేవుండి శేఖరం లేడని కబురు చేసాడు మిత్రుడికి.

సుకుమారు మరి ముగ్గురు నలుగురు మిత్రుల ఇండ్లకు తిరిగాడు. కొందరు ముఖంతప్పించారు. కొందరు అసలు కనపడనేలేదు.

రోజూ బ్రాందీకి అలవాటుపడ్డ సుకుమారునికి ఆ పూట ఆ మందు కడుపులో పడకపోయేటప్పటికి యేమిటో పిచ్చిపిచ్చిగా వుంది. ఏమీ తోచటం లేదు. తిరిగితిరిగి మధ్యాహ్నానికి ఇంటికొచ్చాడు.

ఎప్పుడూ పగలు ఇంటికిరాని సుకుమారు ఆ రోజు ఇంటికివచ్చినందుకు సుగుణ సంతోషిం కుమారుని "అన్నంతిందుగాని లేవ"మంది.

సుకుమారుకు కావలసింది అన్నమా? కా బ్రాందీ కావాలి.

"డబ్బుకావాలి" అన్నాడు.

"డబ్బు దేనికి?" అంది సుగుణ.

"నీకు చెప్పాలా! డబ్బు వుంటే ఇవ పారెయ్యి!" గర్జించాడు సుకుమారు.

"నాదగ్గర నీకు తెలీకుండా డబ్బెక్కడున్న నాయనా?" అన్నది సుగుణ.

"ఎక్కడో దాచికుంటావు, బయటికితియ ఉరిమాడు సుకుమారు.

"అయ్యో, నాదగ్గరడబ్బులేదంటే నమ్మవే అన్నది సుగుణ.

సుకుమారునకు కడుపులో ఆపూట బ్రా పడకపోవటంవల్ల మంట యెక్కువయింది. ఆ మంటలో అతనికళ్ళే అతనికే తెలీటంలేదు.

హాల్లోవున్న దుడ్డుకర్రపై సుకుమారుని బడింది. దుడ్డుకర్రని చేతిలోకి తీసుకున్నా సుగుణ గజగజ వణికిపోయింది.

"డబ్బు లేకపోతే చావు!" అంటూ సుకుమ వెర్రి ఆవేశంతో తల్లిని చావగొట్టాడు. సుగు తలమీద గట్టి దెబ్బలు తగిలి పడిపోయింది. ఆ తలనుంచి రక్తంధారలు ప్రవహించింది, సు ప్రాణాలు గాలిలో కలిసి పోయినయి.

సుకుమారుని ప్రేమించింది. అతిగారాబ పెంచింది. ఆ గారాబమే చివరకు తనకు మృ వుగామారింది. రక్తంచూసినా సుకుమారు చ లేదు. అతనిగుడ్డలనిండా రక్తంమరకలు అయిన అలాగేఅతను వీధిలోకి నడిచాడు. అతని వాల వీధిలోనున్న వారిని ఆకర్షించింది. అతను అఘాయిత్యం చేస్తాడని అనుమానించి కున్నారు. సుగుణ హత్య విషయం దర్యాప్తు తేలింది.

సుకుమారుని చేతులకు బేడీలుపడ్డయి. ఆ కారాగారపు కటకటాల వెనక వున్నాడు.

ఉరిత్రాడు సుకుమారుని ఎదురు చూస్తున్న

